# DIGITAL MAGAZINES

BY

way2news

#IndiaReadsWay2News

NEXT LEVEL

SHORT NEWS

हिंदी | தமிழ் | తెలుగు | ಕನ್ನಡ | മലയാളം
मराठी | ગુજરાતી | বাংলা | ENGLISH

WEEKLY MAGAZINE

# WILD LIFE



జంతువుల గురించి
మీకు తెలియని
కొన్ని నిజాలు

ఈ ప్రపంచం చుట్టూ అద్భుతమైన జంతు రాజ్యం ఉంది. అక్కడ అనేక ఆసక్తికర విషయాలున్నాయి. కొన్ని జంతువుల గురించి ఈ ఆసక్తికరమైన నిజాలు కచ్చితంగా మీ మతి పోగుడుతాయి మరియు ఆసక్తికరంగా కూడా ఉంటాయని అనుకుంటున్నాం.



# పీకాక్ మాంటిస్ ష్రిమ్ప్

ఇది చాలా బలమైన జంతువు. దీంతో అస్సలు పెట్టుకోకూడదు. ఇది గంటకి 80.47కి.మీ. వేగంతో పంచ్ విసరగలదు. ఇది ప్రపంచంలోనే వేగవంతమైన లింబ్ మూవెంట్. దీని చెయ్యికి సాగే గుణం ఉంటుంది.

# ట్రాప్‌జా ఆంట్


ఇది కూడా పీకాక్ మాంటిస్ ష్రిమ్ప్ లాంటిదే. ట్రాప్ జా ఆంట్ కూడా ప్రపంచ రికార్డును కలిగి ఉంది. దీనిని సెంట్రల్ మరియు నార్త్ అమెరికాలో కనుగొన్నారు. జంతు ప్రపంచంలోనే అతి వేగవంతమైన కదలిక గల కోరలు దీనికి ఉంటాయి. గంటకు 125 నుంచి 233 కి.మీ వేగంతో కోరలను కదపగలదు.



# ఫ్లెమింగో

మీరందరూ ఫ్లెమింగోను చూసే ఉంటారు. గులాబీ రంగులో చాలా అందంగా ఉంటుంది. వాస్తవానికి ఫ్లెమింగో యొక్క రంగు తెలుపు. కాకపోతే ఆల్గే, లార్వే మరియు బ్రైయిన్ ష్రింప్ (రొయ్యలు) లాంటి వాటిని తినడం వల్ల గులాబీ, నారింజ రంగుల్లో కనిపిస్తాయి.





# క్లౌన్ ఫిష్

అవును, ఫైండింగ్ నెమో సినిమాలో ఈ చేపే హీరో. క్లౌన్ ఫిష్ అపరిపక్వ మగ మరియు ఆడ అవయవాలతో ఉంటుంది. ఇది పర్యావరణానికి తగ్గట్టుగా దాని లైంగిక చర్యను మార్చుకుంటుంది. సమూహంలో ఏదైనా ఆడ చేప చనిపోతే.. అందులో ఉండే పెద్ద మగ చేప ఆడదానిగా మారిపోతుంది.

# గబ్బిలాలు

అందరూ అనుకున్నట్టుగా గబ్బిలాలు గుడ్డివి కావు. ఇవి రాత్రి పూట ఆహారం కోసం వెతుకుతున్నప్పుడు ఎకో మరియు సోనార్ తరంగాలు విడుదల చేస్తూ వాటి ఆధారంగా వేట సాగిస్తాయి. వీటికి కంటిచూపు మరియు వాసన పసిగట్టే శక్తి చాలా ఉంటుంది. ఉంటే రంగులను గుర్తు పట్టకపోయే వ్యాధి ఉండొచ్చు.




ఇది కొద్దిగా వివాదాస్పదమైనదే కానీ పిల్లులు తీపిని రుచి చూడలేవు. పిల్లులను పెంచుకునేవారు వేరుగా అనుకున్నప్పటికీ శాస్త్రవేత్తలు చెప్పేదేంటంటే పిల్లులు తియ్యదనాన్ని రుచి చూసేందుకు ప్రత్యేకంగా ఎమినో యాసిడ్స్ విడుదల చేసుకుంటుంది. కాకపోతే మనుషులు చూడలేని కొన్ని రుచులను కూడా పిల్లులు చూడగలవు.
పిల్లులు



# కందిరీగ

లైంగిక సంక్రమణ వ్యాధుల నుండి బాధపడేది ఒక్క మానవ జాతి మాత్రమే కాదు. తేనెటీగలకు కూడా లైంగిక వ్యాధులు సంక్రమిస్తాయి. అందులో సాధారణంగా వచ్చేది నోస్ మోసెస్ ఇది వాటి రెక్కల మీద ప్రభావం చూపిస్తుంది మరియు గందరగోళం చేస్తుంది.

మనందరికీ తెలిసిందే స్లోత్ కు నిద్రపోవడమంటే ఎంతో ఇష్టమని మరియు చాలా బద్ధకమైన జంతువు. ఇది బహిర్భూమికి వెళ్లేందుకు చాలా సమయం తీసుకుంటుంది. ఇది తిన్న ఆహారం జీర్ణం కావడానికి ఒకటి నుంచి రెండు వారాల సమయం పడుతుంది.

## స్లోత్





# నీటి ఎలుగుబంటి

ప్రపంచంలోనే అందమైన జంతువుల్లో ఒకటి నీటి ఎలుగుబంటి మైక్రో స్కోప్ అవసరం లేకుండా కనబడే అతి చిన్న జంతువు. ఇవి ప్రపంచంలోని ఏ ప్రాంతంలో ఎలాంటి పరిస్థితుల్లోనైనా జీవించగలవు.

# ధ్రువపు ఎలుగుబంటి

నిజంగా చిన్న ఎలుగుబంటి నుండి భారీ ఖాయం వరకూ ఉంటాయి. ధ్రువ ఎలుగుబంట్లు తెల్లగా ఉంటాయి, అవునా? తప్పు. ధ్రువ ఎలుగుబంట్లు నల్లటి చర్మం మరియు కవర్ చేయడానికి వెంట్రుకలను కలిగి ఉంటాయి. అవి తమ చుట్టూ ఉన్న మంచు రంగును ప్రతిబింబించేలా వాటి వెంట్రుకలతో తెల్లగా కనిపిస్తాయి.



ఓటు వేసి నాయకుడిని ఎన్నుకునేది కేవలం మనుషులు మాత్రమే కాదు. ఆఫ్రికాలో ఉండే గేదెలు సమూహాలుగా ఉంటాయి మరియు అవి రాజకీయ జీవులు. అవి తమ నాయకుడిని చూసుకోవు. అయితే ఎవరైనా వెళ్లిపోతే ఆ తర్వాత ఎవరుండాలనేది ఓటు డిసైడ్ చేస్తుంది.

# ఆఫ్రికన్ బఫెలో





# సముద్ర సింహం

'హ్యాపీ ఫీట్' చిత్రం ప్రకారం, పెంగ్విన్లు నృత్యం చేస్తాయి. వాటికి బదులుగా వీటి ప్రధాన పాత్రలుగా సముద్ర సింహాలను ఎంపిక చేసిఉంటే సరిగ్గా సరిపోయేది. కేవలం క్షీరదాలైన ఈ జంతువులే ఏదైనా పాట పెడితే ఆ బీట్ తగ్గట్టుగా నృత్యం చేస్తాయి.



# ఒట్టర్

ఒట్టర్లు చాలా అందమైనవి మరియు చూడగానే హత్తుకోవాలనిపించేలా ఉంటాయి. కానీ మీకు తెలియని విషయం ఏమిటంటే అవి అన్ని జంతువుల కంటే మందపాటి వెంట్రుకలను కలిగి ఉంటాయి. వాటి శరీరం మీద ఒక చదరపు అంగుళానికి సుమారు ఒక మిలియన్ వెంట్రుకలు ఉంటాయి.

# ఎలుకలు

నవ్వు ఓ గొప్ప ఔషధం అందుకే ఎలుకలు కూడా నవ్వుతాయి. జర్మనీ శాస్త్రవేత్తల పరిశోధనల్లో ఇది నిజమైంది. ఎలుకలను తెచ్చి వాటికి చెక్కిలిగిలి లాంటి పెట్టడంతో అవి నవ్వడం మరియు అటు, ఇటు పరిగెత్తడం లాంటి చేశాయి.





# ఆవులు

మనందరికీ తెలుసు సంగీతం అనేది విశ్వవ్యాప్తమని మరియు ప్రతి ఒక్కరూ ఇష్టపడేదని. సైకాలజీస్టిలు కనుగొన్నదేంటంటే ఆవులు మంచి ఆహ్లాదకరమైన సంగీతం వింటే పాలను ఎక్కువగా ఇస్తాయి అని.



# గొంగళి పురుగు

గొంగళి పురుగు పేరు వినగానే అంతగా భయం కలగడం లేదా? మీకు తెలుసా ఓ రకమైన గొంగళి పురుగు విడుదల చేసే రసాయనాలు పాముకాటుకంటే ప్రమాదకరంగా ఉండి మనిషిని చంపేస్తుందని. అది కాటువేస్తే రక్తం గడ్డకట్టుకుపోతుంది.



# బ్లూ వేల్

అవును నిజమే ఇప్పుడున్న ప్రపంచంలో నివసించిఉన్న అతిపెద్ద జంతువు బ్లూవేల్. కానీ ఈ భూమ్మీద నివసించే అతిపెద్ద జంతువు ఏదో మీకు తెలుసా? అతిపెద్ద డైనోసార్లకంటే పెద్దది? ఇది సుమారు 100 ఫీట్ల సైజుతో ఉంటుంది.

# చిరుతపులి

చిరుతపులులు బాగా ప్రసిద్ధి చెందిన జంతువులు మరియు అందరికీ తెలిసిన విషయం వేగంగా పరిగెత్తగలవని. కానీ నిజానికి ఇవి ఎంత వేగంగా పరిగెత్తగలవు? ఇది కేవలం 3 సెకన్లలో గంటకు 96.6 కి.మీ వేగాన్ని అందుకోగలవు మరియు అడవి చిరుతలు మరింత వేగంగా వెళ్తాయని చెబుతుంటారు.



ఈ భూమ్మీద చిరుతపులే వేగంగా పరిగెత్తే జంతువు అనుకున్నాం కదా.. కానీ ఈ పక్షి దానికంటే వేగంగా పరిగెడుతుంది. లక్ష్యాన్ని చేరేందుకు ఒక్కసారి బరిలోకి దిగితే ఈ పెరిగ్రీన్ ఫాల్కన్ గంటకు 321 కి.మీ వేగంతో దూసుకెళ్తుంది..

# పెరిగ్రీన్ ఫాల్కన్



ఈ సాలెపురుగు కాటు చాలా ఆసక్తితో కూడుకున్నది. బ్రెజిల్ కు చెందిన ఈ సాలెపురుగు ఒక్కసారి కరిస్తే మానవులకు 4 గంటలపాటు అంగస్తంభన కలుగుతుంది. ఇది ప్రపంచంలో అత్యంత విషపూరితమైన పురుగు. ఇది కరిచిన రెండు గంటల్లో మనుషులు చనిపోతారు.

# తిరిగే సాలెపురుగు





గాలిలో ఎగిరే పక్షుల్లో హమ్మింగ్ బర్డ్ చాలా అందమైనది మరియు ఇది చూసేందుకు ఓ పురుగులాగా చిన్నదిగా కనిపిస్తుంటుంది. వెనక్కి ఎగరగల పక్షుల్లో ఇవి కూడా ఒకటి. ఇవి వాటి రెక్కల్ని సెకనుకు 10 నుంచి 15 సార్లు కదపగలవు.

# హమ్మింగ్ బర్డ్



## చివరగా

మనకు జంతు సామ్రాజ్యం గురించి చాలా తెలుసు అని మన భావన. వాస్తవానికి మనకు తెలిసింది 50 శాతమే. ఆ ప్రపంచమే వేరు. అందులో లోతుగా పరిశీలించిన కొలదీ ప్రతిరోజూ ఏదో ఒక ఆసక్తికరమైన కొత్త విషయం బయటపడుతూనే ఉంటుంది.